ఎస్వీజేసీలో వేడుకల్లో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థినులు

ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబురాలు

కమాన్‌చౌరస్తా, జనవరి 9: భగత్‌నగర్‌లోని అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాలలో మంగళవారం 'అల్ఫోర్స్ సంక్రాంతి ఉత్సవ్-2024' ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వీ నరేందర్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్వీజేసీ కళాశాలలో..

జిల్లా కేంద్రంలోని ఎస్వీజేసీ కళాశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని సందడి చేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మహిపాల్, వరప్రసాద్, హరికృష్ణ, రాంరెడ్డి, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపై ఆరోపణలు అర్థరహితం

కలెక్టరేట్, జనవరి 9: మాజీ ఎంపీ వినోద్‌కుమార్‌పై కొంతమంది చేస్తున్న ఆరోపణలు అర్థరహితమని మైనార్టీ మేధావుల ఫోరం రాష్ట్ర కో-కన్వీనర్ మహ్మద్ ఇంతియాజ్ విమర్శించారు. నగరంలోని కార్ఖానాగడ్డలో గల మైనార్టీ యూత్ జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణవాదులపై కొందరు పనిగట్టుకొని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సమావేశంలో యూత్ నాయకులు మహ్మద్ అజహరొద్దీన్, షేక్ రబ్బానీ, అబ్దుల్ రజాక్, రఫీక్, నయీముద్దీన్, మహ్మద్ సాబీర్ పాల్గొన్నారు.

కళాశాలలో స్వచ్ఛభారత్

సైదాపూర్, జనవరి 9: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు శ్రమదానం చేశారు. కళాశాల ఆవరణలో పిచ్చిమొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యనారాయణాంజనేయ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రాజశేఖర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ కార్యవర్గం

గంగాధర, జనవరి 9: గంగాధర ఆటో యూనియన్ కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గంగాధర పరశురాములు, ప్రధాన కార్యదర్శిగా బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా సుద్దాల అశోక్, బండారి మల్లేశం, కోశాధికారిగా ఒల్లాల లక్ష్మీనారాయణ, కార్యవర్గ సభ్యులుగా రాజు, నర్సయ్య, రాంచంద్రం, తిరుపతి, రమేశ్, వెంకటరమణ తదితరులను ఎన్నుకున్నారు.

Summons Through publication
IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT HUZURABAD
O.S. No. 15 OF 2018
Between:
Sandamalla Mogili ...Plaintiff
AND
Smt. Mujeeb unnisa and others ...Defendants
To
D3. Ravish Shahnawaz S/o Md. Chand Pasha age: 35 yrs,
D4. Danish Shahnawaz S/o Md. Chand Pasha age: 30 yrs,
D5. Affrose D/o Md. Chand Pasha
No.3 to 5 are R/o Opp: Palle Mohan Reddy house, Saidapur Road, Kothapally village of Huzurabad mandal of Karimnagar district
(Defendant No.3 to 5 who are legal heirs of defendant No.1, were added in this case as per the orders the Hon'ble Court in I.A.No: 213 of 2022 in O.S.No: 15 of 2018, dt: 19-09-2022)
Whereas the above named Plaintiff Sandamalla Mogili, filed the above suit against you for recovery of amount.
Therefore, you are hereby warned to appear in this Court in person or by a pleader duly instructed on 12-01-2024 at 10:30 am to show cause against the suit, failing which in the said suit will be heard and determined in your absence.
// By Order of The Court //
Sd/- GOSKULA SRINIVAS,
ADVOCATE FOR THE PLAINTIFF
Huzurabad. Cell: 94403 50466

నమస్తే తెలంగాణ CLASSIFIED
బిల్డింగ్ అమ్మబడును

★కరీంనగర్‌లోని కొత్త యాస్వాడ హరిహర రోడ్ నెంబర్.2 గ్రౌండ్ ఫ్లోర్ ఓపెన్ ఫస్ట్ ఫ్లోర్ 2BHK ఉత్తరం ఫేసింగ్. 30 ఫీట్ రోడ్డు. గల బిల్డింగ్ అమ్మబడును. సంప్ర॥ సెల్: 9848034203.
NTK-317328
CHANGE OF NAME
★I, POTU PRASAD S/o. LINGAM R/o. 1-2-190, Krishna nagar, Jagtial, T.S have Changed my name as POTHU PRASAD, S/o. LINGAM
NT-319323
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సదరం స్లాట్ల సంఖ్య పెంచాలి

సదరం శిబిరాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

- వైకల్య నిర్ధారణ సర్టిఫికెట్ల జారీలో జాప్యం చేయొద్దు
- కలెక్టర్ పమేలా సత్పతి

విద్యానగర్, జనవరి 9: జిల్లా వ్యాప్తంగా సదరం శిబిరం కోసం ఒక్కో కేటగిరీలో 100 మాత్రమే స్లాట్లు ఇస్తున్నారని, వీటి సంఖ్యను 150కి పెంచాలని కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులను ఆదేశించారు. కరీంనగర్ ప్రభుత్వ దవాఖానలో మంగళవారం నిర్వహించిన సదరం శిబిరాన్ని ఆమె సందర్శించారు. శిబిరంలో దివ్యాంగులకు వసతులు కల్పించాలని ఆదేశించారు. సదరం సర్టిఫికెట్లను వెంటనే అందజేయాలని సూచించారు. రిజిస్ట్రేషన్ కౌంటర్‌ను సందర్శించి, వైకల్య నిర్ధారణ పరీక్షలు చేస్తున్న వైద్యుడి వద్దకు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సదరం స్లాట్లు ఎక్కువగా చేస్తే దానికి సంబంధించిన స్టాఫ్‌ను సైతం రెట్టింపు చేస్తామని తెలిపారు. కాగా, సదరం శిబిరానికి వచ్చిన దివ్యాంగుల కోసం తాగునీరు, వీల్ చైర్లు, టోకెన్ నంబర్లు, తదితర సౌకర్యాలు కల్పించిన కలెక్టర్‌కు, దవాఖాన అధికారులకు దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు వెన్నం శ్రీనివాస్, జక్కం సంపత్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి, అదనపు ఆర్ఎంవో డాక్టర్ నవీన, ఆర్థోపెడిక్ డాక్టర్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేయాలి

జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

జిల్లా గ్రంథాలయ సంస్థ ఇన్‌చార్జి పర్సన్‌గా అదనపు కలెక్టర్

గంగాధర, జనవరి 9 : ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ ఆదేశించారు. మండలంలోని మండల పరిషత్, తహసీల్ కార్యాలయాల్లో దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు కార్యక్రమాన్ని మంగవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 13 వరకు ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. కాగా, మండలంలోని 33 గ్రామాల నుంచి 17,260 దరఖాస్తులు రాగా, ఇప్పటి వరకు 4500 ఆన్‌లైన్ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఇక్కడ ఎంపీడీవో మల్హోత్ర, ఎంపీవో జనార్దన్‌రెడ్డి తదితరులున్నారు.

కొత్తపల్లి, జనవరి 9: జిల్లా గ్రంథాలయ సంస్థ ఇన్‌చార్జి పర్సన్‌గా అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతీయువకులతో మాట్లాడారు. గ్రంథాలయంలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

విమర్శలు చేస్తే ఊరుకునేది లేదు

మేయర్ వై సునీల్‌రావు

- 37 ఏళ్లుగా రాజకీయాల్లోనే ఉన్నాం
- ప్రజా సేవలో ఉండి పదవులను పొందాం
- గుట్కా దందాతో ప్రజల జీవితాలతో ఆడుకోలే
- బల్దియాలో అక్రమాలు జరిగితే ఎలాంటి విచారణ అయినా చేసుకోవచ్చు
- మేయర్ యాదగిరి సునీల్‌రావు

కార్పొరేషన్, జనవరి 9: బీజేపీ నాయకుడు గుగ్గిళ్లపు రమేశ్ వ్యక్తిగత విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని మేయర్ యాదగిరి సునీల్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాను 37 ఏళ్లుగా రాజకీయాల్లో ఉండి పార్టీ అధిష్ఠానం నిర్ణయంతోనే మేయర్ అయినట్లు తెలిపారు. మాజీ ఎంపీ వినోద్‌కుమార్‌పై అసత్య ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో కష్టపడి ఎదిగినట్లు తెలిపారు. 1987లోనే వాహోజొద్దీన్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో సిటీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా రాజకీయ జీవితం ప్రారంభించానన్నారు. 1995లో పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా, 2000లో 28వ వార్డు కౌన్సిలర్‌గా గెలిచినట్లు గుర్తు చేశారు. 2005లోనే ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా పని చేశానని, 2014లో కేసీఆర్ సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరి అప్పటి నుంచి కార్పొరేటర్‌గా కొనసాగానని, 2020లో పార్టీ అధిష్ఠానం అంగీకారంతో మేయర్‌గా ఎన్నికైన విషయం గుగ్గిళ్లపు రమేశ్ తెలుసుకోవాలన్నారు. నీలా పార్టీలను, పదవులను వ్యక్తిగత స్వార్థాలకు వాడుకొని గుట్కా, గంజాయి దందాలు చేసి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడలేదని మండిపడ్డారు. నాలుగున్నర ఏళ్లలో నగరంలో జరిగిన అభివృద్ధి, మీకు, బీజేపీ పార్టీకి కనిపించకపోయినా, ప్రజలు అభివృద్ధిని చూస్తున్నారని తెలిపారు. వినోద్‌కుమార్‌ను ఎదుర్కొన లేక ఆయనకు ఏమాత్రం సంబంధం లేని విషయాల్లో బద్నాం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. 2020 ఆగస్టులో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సర్క్యూలర్ ద్వారా ఒక్క ఔట్ సోర్సింగ్ ఉద్యోగిని కూడా కొత్తగా చేర్చుకునే అధికారం లేదన్న విషయాన్ని తెలుసుకోకపోవడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. నగరపాలక సంస్థలో ఎక్కడైనా అవకతవకలు జరిగితే ఎలాంటి దర్యాప్తునైనా చేసుకోవచ్చునని సవాల్ చేశారు. వినోద్‌కుమార్‌ను ఎదుర్కొన లేకే అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. 2009 పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిపోయినా ప్రజల మధ్యలోనే ఉండి 2014లో ఎంపీగా గెలిచారని పేర్కొన్నారు. అనునిత్యం పట్టణాభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న నాయకులు గంగుల కమలాకర్, వినోద్‌కుమార్ అని పేర్కొన్నారు. ఎంపీ బండి సంజయ్ ఎప్పుడూ అసత్య ఆరోపణలు, అబద్ధాలతో రాజకీయ పబ్బం గడుపుకోవడం తప్ప పార్లమెంట్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి బల్దియాకు అవార్డులు, ప్రశంసలు వచ్చాయే తప్ప పని లేకుండా లేమన్నారు. కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇస్తుందంటేనే పాలకవర్గం పనితీరు తెలుస్తుందన్నారు. ప్రజల మధ్యలో ఉండి ప్రజలకు సేవలందిస్తూ రాజకీయాల్లో ఉన్నామన్నారు. ఇప్పటికైనా బీజేపీ నాయకుడు గుగ్గిళ్లపు రమేశ్ తన తీరు మార్చుకోవాలని హితవు పలికారు.

భగత్‌నగర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

వైభవంగా మంగళ శాసన పాట్టు

కమాన్‌చౌరస్తా, జనవరి 9: నగరంలోని వైష్ణవాలయాల్లో మంగళశాసన పాట్టు (దీపోత్సవం) వైభవంగా నిర్వహించారు. మంగళ హారతులు, దీపాలు వెలిగించి పాశురాన్ని పఠించి పూజలు చేశారు. భగత్‌నగర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకుడు శ్రీనివాస్, మంకమ్మతోటలోని వేంకటేశ్వరాలయంలో అర్చకులు పీచర నరసింహాచార్యులు, రామాచార్యులు, వ్యవస్థాపక ధర్మకర్త పిట్టల శ్రీనివాస్, ఈవో కాంతారెడ్డి, నాగారపు శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే, మార్కెట్ రోడ్డు, విద్యానగర్, కట్టరాంపూర్, జ్యోతినగర్ వేంకటేశ్వరాలయాల్లో, వావిలాలపల్లి, సప్తగిరికాలనీ, గాంధీరోడ్ రామాలయాల్లో పూజలు నిర్వహించారు.

స్కానింగ్ కోసం రోగుల ఇక్కట్లు

ప్రభుత్వ దవాఖానలో స్కానింగ్ కోసం వేచి చూస్తున్న రోగులు

విద్యానగర్, జనవరి 9: నగరంలోని ప్రభుత్వ దవాఖానకు స్కానింగ్ కోసం వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోగికి మూడు, నాలుగు సార్లు బ్లాడర్ నిండిన స్కానింగ్ కావడం లేదు. వెల్గటూరుకు చెందిన పాక రాజయ్య అనే వ్యక్తి మంగళవారం ఉదయం 8 గంటలకే స్కానింగ్ కోసం వచ్చినా మధ్యాహ్నం ఒంటిగంట వరకు కూడా చేయలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. స్కానింగ్ సెంటర్ సమీపంలో మూత్రశాలలు సైతం సక్రమంగా లేవని తెలిపారు. ఈ విషయమై దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డిని వివరణ కోరగా, దవాఖానలో కొన్ని గదులు మెడికల్ కళాశాలకు కేటాయించినట్లు తెలిపారు. వాటిని స్వాధీనం చేసుకొని స్కానింగ్ కేంద్రం సమీపంలో మూత్రశాలలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. స్కానింగ్ సెంటర్‌లో సరిపడా వైద్యులు, సిబ్బందిని నియమించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మంత్రి పొన్నం తీరు బాధాకరం

- మాజీ ఎంపీ వినోద్‌పై తప్పుడు ఆరోపణలు
- సరితారావు ఆయనకు బంధువు కాదు
- వినోద్‌కుమార్‌కు అసలు అన్నే లేడు
- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్

మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్

చిగురుమామిడి, జనవరి 9: బాధ్యతాయుతమైన మంత్రి పదవిలో ఉన్న పొన్నం ప్రభాకర్.. మాజీ ఎంపీ వినోద్‌కుమార్‌పై ఆరోపణలు చేయడాన్ని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ ఖండించారు. వినోద్‌కు అన్ననే లేడని.. అలాంటప్పుడు ఆయన అన్న కూతురుకు ఉద్యోగం ఎలా ఇప్పించిండో చెప్పాలని నిలదీశారు. సరితారావు అనే యువతికి వినోద్‌కు బంధుత్వం లేదని చెప్పారు. ఇంటి పేరు ఒక్కటైనంత మాత్రానా బంధుత్వం అండగట్టడం పొన్నం దివాళకోరుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మొన్ననే వినోద్‌కుమార్ మీడియా సమావేశంలో తనపై వస్తున్న ఆరోపణలను ఖండించారని గుర్తుచేశారు. అయినప్పటికీ పొన్నం ప్రభాకర్ మళ్లీ అవే ఆరోపణలు చేయడం సరికాదన్నారు. వినోద్‌కు ఎలాంటి అవినీతి మరకలు లేవని.. ఆయన కడిగిన ముత్యం లాంటి వారని పేర్కొన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని చురకలంటించారు. తాను నియోజకవర్గంలో ఎస్టీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయిస్తే, పొన్నం రద్దు చేయించాడని విమర్శించారు.

మత్స్యకారుల సంక్షేమానికి కృషి

నియామక పత్రం అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు పిట్టల రవీందర్

హౌసింగ్ బోర్డు కాలనీ, జనవరి 9: రాష్ట్రంలోని మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేస్తామని తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్టల రవీందర్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు. ఫిషరీస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడిగా శ్రీమాల కనకయ్య ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా పెసరు కుమారస్వామి ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా ఎరవేణి రామాంజనేయులు ముదిరాజ్, కూనచ్చుల మహేందర్, భూమా సంపత్ ముదిరాజ్, కార్యదర్శులుగా పప్పు సమ్మయ్య ముదిరాజ్, గొల్ల శ్రీనివాస్ ముదిరాజ్, చంద్రమౌళి, గుండ్ల వెంకట్ ముదిరాజ్, ఘనవేని మల్లేశం ముదిరాజ్, తదితరులు ఎన్నికయ్యారు.

నలుగురికి కరోనా పాజిటివ్

విద్యానగర్, జనవరి 9: జిల్లాలో మంగళవారం నలుగురికి కరోనా పాజిటివ్ వచ్చినట్లు కరీంనగర్ ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి తెలిపారు. ఓపీ కేసెస్‌లో వచ్చిన 186 మందికి ఆర్టీపీసీఆర్ పరీక్షలు చేయగా నలుగురికి పాజిటివ్ వచ్చినట్లు పేర్కొన్నారు.

భూఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

తెలంగాణచౌక్, జనవరి 9: శాతవాహన విశ్వవిద్యాలయం భూములను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మునిగంటి అనిల్ కోరారు. నగరంలోని ప్రెస్ భవనంలో మంగళవారం ఆయన జిల్లా కమిటీ సభ్యులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. విశ్వవిద్యాలయం భూమిని ఆక్రమించాలని ప్రయత్నిస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు రాంప్రసాద్, వివేక్, సాయి, విష్ణు, అజయ్ పాల్గొన్నారు.

టీఎస్ సెట్‌లో అధ్యాపకుల అర్హత

కమాన్‌చౌరస్తా, జనవరి 9: జిల్లా కేంద్రంలోని మంకమ్మతోట శ్రీ చైతన్య డిగ్రీ, పీజీ కళాశాల ముగ్గురు అధ్యాపకులు టీఎస్ సెట్‌లో అర్హత సాధించారని కళాశాల చైర్మన్ ముద్దసాని రమేశ్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధ్యాపకులకు కళాశాల చైర్మన్‌తో పాటు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్ శ్రీనివాస్, తోటి అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

17 మందిపై మాల్‌ప్రాక్టీస్ కేసు

కమాన్‌చౌరస్తా, జనవరి 9: ఎస్‌యూ పరిధిలో నిర్వహిస్తున్న డిగ్రీ మొదటి, మూడో సెమిస్టర్ పరీక్షల్లో 17 మంది మాల్ ప్రాక్టీస్ చేస్తూ పట్టుబడ్డారు. వారిపై కేసు నమోదు చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ శ్రీరంగప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కమాన్‌చౌరస్తా, జనవరి 9: జిల్లా కేంద్రంలో టీజీటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్, డైరీని సంఘం రాష్ట్ర కార్యదర్శి మాడుగుల రాములు, జిల్లా అధ్యక్షుడు పోరెడ్డి దామోదర్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

మహిళా కార్పొరేటర్ల హాల్ పరిశీలన

కార్పొరేషన్, జనవరి 9: కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో నూతనంగా ఆధునీకరిస్తున్న మహిళా కార్పొరేటర్ల హాల్‌ను మేయర్ యాదగిరి సునీల్ రావు మంగళవారం పరిశీలించారు. హాల్‌ను త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. ఇక్కడ కార్పొరేటర్లు బుచ్చిరెడ్డి, ఐలేందర్ యాదవ్, నేతికుంట యాదయ్య తదితరులున్నారు.

హెడ్ పోస్టాఫీస్‌లో శాశ్వత ఆధార్ కేంద్రం ఏర్పాటు

హుజూరాబాద్‌టౌన్, జనవరి 9: పట్టణంలోని హెడ్ పోస్టాఫీస్‌లో కొత్తగా శాశ్వత ఆధార్ కేంద్రాన్ని మంగళవారం పోస్ట్ మాస్టర్ యూ ఉపేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెంటర్‌లో ఆధార్ నమోదు, సవరణలు చేసుకోవచ్చని తెలిపారు. అయితే ఇందుకు సంబంధించిన ఒరిజినల్ పత్రాలను చూపించాల్సి ఉంటుందని వెల్లడించారు. పోస్టాఫీస్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

రాంనగర్, జనవరి 9: నగరంలోని సాయినగర్‌లో ఓ ఇంట్లో సీలింగ్ వర్క్ చేస్తుండగా కార్మికుడు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హుస్సేన్‌పురాకు చెందిన మహ్మద్ ఫరీద్ ఖాన్ (47) సీలింగ్ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మంగళవారం సాయినగర్‌లోని ఓ ఇంట్లో సీలింగ్ పనులు చేస్తున్నాడు. కరెంటు వైర్లు లాగే క్రమంలో పక్కనే ఉన్న 11 కేవీ విద్యుత్ తీగలపై పడడంతో షాక్ వచ్చింది. వెంటనే ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ కొద్దిసేపటికే మృతి చెందాడు. మహ్మద్ ఫరీద్ ఖాన్ కుమారుడు లక్కీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటేశ్ తెలిపారు.

పద్మశాలీ సంఘం నేతల సంతాపం

హుజూరాబాద్‌టౌన్, జనవరి 9: తెలంగాణ ప్రాంత పద్మశాలీ (టీఆర్‌పీఎస్) సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు రామ శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ ప్రభాకర్ మృతికి మంగళవారం సంఘం నేతలు సంతాపం ప్రకటించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు జక్కని సంజయ్, జడల చిరంజీవి, బండారి సదానందం, సబ్బని రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పఠనాశక్తిని పెంపొందించాలి

చిగురుమామిడి, జనవరి 9: విద్యార్థుల్లో పఠనాశక్తిని పెంపొందించాలని చిగురుమామిడి రీసోర్స్ పర్సన్ మునిప్రసాద్, అనిల్ కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం దోమ లింగారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేపు హ్యాండ్‌బాల్ బాలికల జట్టు ఎంపిక పోటీలు

కొత్తపల్లి, జనవరి 9: రామడుగు జడ్పీ హైస్కూల్ మైదానంలో జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 11న ఉమ్మడి జిల్లా స్థాయి జూనియర్స్ బాలికల జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్‌రావు, బసరవేణి లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు సెల్ నంబర్ 94419 25807, 89789 95730లో సంప్రదించాలని పేర్కొన్నారు.

ఈ-పాస్ యంత్రాల ద్వారానే ఎరువులు విక్రయించాలి

శంకరపట్నం, జనవరి 9: ఈ-పాస్ యంత్రాల ద్వారానే రైతులకు ఎరువులు విక్రయించాలని మానకొండూర్ ఏడీఏ బత్తిని శ్రీనివాస్ ఆదేశించారు. మంగళవారం ఆయన ఎంఏవో శ్రీనివాస్‌తో కలిసి మండల కేంద్రంలోని పలు ఎరువులు, పురుగు మందుల విక్రయ దుకాణాలతో పాటు కన్నాపూర్, ఆముదాలపల్లి సింగిల్ విండో శాఖలను, గద్దపాక సింగిల్ విండోను పరిశీలించారు.

రేకొండ వాసికి డాక్టరేట్

చాడ సంపత్ రెడ్డి

చిగురుమామిడి, జనవరి 9: రేకొండ గ్రామానికి చెందిన చాడ సంపత్ రెడ్డి హైదరాబాద్‌లోని జేఎన్టీయూలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో ఇస్రో చైర్మన్ శ్రీధర్ ఫణిక్కర్ సోమనాథ్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. సంపత్ రెడ్డికి తిమ్మాపూర్‌లోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ ఎం రమేశ్ రెడ్డి, డైరెక్టర్ నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రసాద్ రాజు, సీఎస్సీ హెచ్‌వోడీ డాక్టర్ కిశోర్ అభినందనలు తెలిపారు.

22న రామ మందిర పునఃప్రతిష్ఠ

- ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- మధ్యప్రదేశ్ మాజీ సీఎం చౌహాన్

కరీంనగర్‌లో బీజేపీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మధ్యప్రదేశ్ మాజీ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్

విద్యానగర్, జనవరి 9 : ఈ నెల 22న దేశమంతా రామమయం కాబోతున్నదని, దివ్యమైన, భవ్యమైన రామమందిరాన్ని పునఃప్రతిష్ఠ చేసుకోబోతున్నామని, ఈ మహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సూచించారు. మంగళవారం సాయంత్రం కరీంనగర్‌లో జరిగిన బీజేపీ పార్లమెంట్ స్థాయి కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బీజేపీ కార్యకర్తల పార్టీ అని, తనకు సీఎంగా పనిచేసే అవకాశాన్ని కల్పించిందని, అనేక పథకాలు తెచ్చి ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నానని తెలిపారు. భారతదేశాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ప్రధాని మోదీ అవిశ్రాంతంగా పని చేస్తున్నారని, ఆర్థిక ప్రగతిలో ప్రపంచంలోనే భారత్‌ను ఐదో స్థానానికి చేర్చారని, త్వరలోనే అగ్రభాగాన నిలిపి భారత్‌ను విశ్వగురుగా మార్చబోతున్నారని చెప్పారు. అంతకుముందు కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ మాట్లాడ